మృతుడి కుటుంబానికి మాజీఎమ్మెల్యే పరామర్శ

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 12 : మండలంలోని గుమ్మకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోచయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామంలోని ఆయన ఇంటి కెళ్లి చిత్రపటానికి లమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, కుమారుడు బంగారయ్యతో మాట్లాడారు. మృతికి కారణాలు తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి,శివ తదితరులున్నారు.

50రోజులైనా లభించని మృతదేహాల ఆచూకీ

ఎస్ఎల్‌బీసీలో యంత్రాలతో సహాయక చర్యలు చేపడుతున్న దృశ్యం

అచ్చంపేట, ఏప్రిల్ 12 : శ్రీశైలం ఎడమగట్టు సొరంగం(ఎస్ఎల్‌బీసీ) ప్రమాదంలో చిక్కుకున్న మిగిలిన ఆరుగురి మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు 50వ రోజుకు చేరుకున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఫిబ్రవరి22న ఉదయం 8.30గంటల ప్రాంతంలో జరిగిన ఘటన తెలిసిందే. ఎనిమిదిమంది మృతదేహాల్లో 16వ రోజున మిషన్ ఆపరేషటర్ గురుప్రీత్‌సింగ్, 25వ రోజున కంపెనీ ఇంజినీర్ మనోజ్‌కుమార్ ఇద్దరి మృతదేహాలు వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించారు. అయితే మిగిలిన ఆరు గురి కోసం కేంద్ర, రాష్ట్ర 12సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది నిరంతరం అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యల్లో అడ్డంకులను అధిగమిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. 50 రోజులుగా అక్కడే ఉంటూ మృతదేహాలను వెలికితీయడమే లక్ష్యంగా రెస్క్యూసిబ్బంది శ్రమిస్తున్న కానీ నేటివరకు మృతదేహాలకు సంబంధించి ఎలాంటి ఆచూకీ దొరకలేదు.

ముమ్మరంగా సహాయక చర్యలు

దోమలపెంట టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు ప్రత్యేక అధికారి శివశంకర్‌లోతేటి అన్నారు. శనివారం సహాయక బృందాల ప్రతినిధులతో టన్నెల్ ఆఫీస్‌లో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలకు కావాల్సిన సామగ్రిని సిబ్బందిని సిద్ధం చేస్తూ సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న వాటిని అధిగమించివేగంగా కొనసాగిస్తున్నట్లు ఆయన అన్నారు. ఫిబ్రవరి 22 నుంచి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక బృందాలు ప్రతి రోజూ మూడు షిఫ్టులుగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నిరంతరంగా మట్టి తవ్వకాలు జరిపి, కన్వేయర్ బెల్టుద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. టీబీఎం భాగాలను కటింగ్ చేస్తూ లోకోట్రైన్ ద్వారా తరలించడం, నిరంతరంగా ఉబికి వస్తున్న నీటిని అధికసామర్థ్యం కల్గిన పంపులద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజినీర్ సంజయ్‌కుమార్‌సింగ్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా, దక్షిణమధ్య, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల వేళ బడికి తాళం

ప్రభుత్వ పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

కొల్లాపూర్, ఏప్రిల్ 12: మండలంలోని మాచినేనిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో పాఠశాలపని వేళల సమయం పూర్తికాక ముందే ఉపాధ్యాయుడు ఉదయం 11:30 గంటలకు బడికి తాళం వేసినట్లు గిరిజ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్ అన్నారు. వెంటనే ఎంఈవో, జిల్లా విద్యాధికారికి చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు పరీక్షల సమయంలో శనివారం ఆంగ్ల మాధ్యమ పరీక్ష నిర్వహించకుండా విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాఠ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎంఈవో ఇమాన్యూయల్‌ను సంప్రదించగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు వారు తెలిపారు.

BEFORE THE SOLI ARBITRATER/
ASST.REGISTRAR OF CHITS
AT MAHABUBNAGAR
Arbitration case No. 363 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
MD Sajid and Others ...OPPONENTS
NOTICE
1. MD Sajid S/o MD Mahamood, Aged: 43 years, Occ: Business, R/o. H. No. 12-153/1, Ram Nagar colony, Nagarkurnool Town & Dist, Cell No. 9885501312.
2. J. Venugopal Reddy S/o J. Srinivasa Reddy, Aged: 53 years, Occ: Technical Asst., O/o. Executive Engineer, PRLIS Division No. 3, Nagarkurnool Town & Dist Cell No. 9440083060.
3. J. Venkatesh S/o J. Bachanna, Aged: 42 years, Occ: Krishnaveni Talent School at Thimmajipet Village and Mandal, Nagarkurnool Dist, R/o H. No. 24-5/1, Near Bus Stop, Nagarkurnool Town & Dist, Cell No. 9440170204.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 19-04-2025 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

భీమ్ ముగింపు సభను విజయవంతం చేద్దాం

కల్వకుర్తి,ఏప్రిల్ 12 : స్వేరో ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి చౌరస్తాలో నిర్వహించనున్న భీమ్‌దీక్ష ముగింపుసభను విజయవంతం చేయాలని సీనియర్ స్వేరో దుబ్బ నాగేశ్, నిరంజన్ పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తిలో స్వేరో నాయకులతో సమావేశం నిర్వహించారు. సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జ్ఞాన సమాజమే నిర్మాణం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. మహనీయులు ఆశయ సాధనే లక్ష్యంగా ఆర్ఎస్‌పీ పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తలకొండపల్లి చౌరస్తాలో జరిగే బయోమోచన దినాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజు, అశోక్, శివ, ప్రభాకర్, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE
★ G+2, 200 yards, 5000 SFT, 5years old, North face 30 ft road, near Pasula Kistareddy Function Hall, Shasaheb gutta, Bhageeratha colony road, MBNR.Cont. owner 8096806161.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

కొండారెడ్డిపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

వంగూరు, ఏప్రిల్ 12 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సీఎం స్వగ్రామమైన మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి శనివారం కలెక్టర్ హాజరై అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షా చేపడుతూ గ్రామంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులు, పాల శీతలీకరణ భవన నిర్మాణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామంలో వీధిలైట్లకు స్తంభాల ఏర్పాటు, మిషన్ భగీరథ ద్వారా త్వరగా తాగునీరు అందేలా చూడాలన్నారు. గ్రామాన్ని వంద శాతం సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో భోజనాన్ని కలెక్టర్ ఆరగించారు. కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి రమేశ్, పీఆర్ ఈఈ విజయకుమార్, డీపీవో రామ్మోహన్‌రావు, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్, రోడ్లు భవనాలశాఖ డీఈ నాగలక్ష్మి, విద్యుత్ ఎస్ఈ పాల్‌రాజ్, డీఆర్ డీవో పీడీ చిన్న ఓబులేష్, డీఏవో చంద్రశేఖర్, డీహెచ్‌వో జగన్, తాసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో బ్రహ్మాచారితో పాటు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

చారకొండ, ఏప్రిల్ 12 : తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్నిరకాలు సౌకర్యాలు కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా మెరుగైన విద్య అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్‌రావు, రాజేందర్ రెడ్డి, బాలోజి, రామకృష్ణ, రాంభీమయ్య, పీడీ డాక్యానాయక్ పాల్గొన్నారు.

తైక్వాండో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 12 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా తైక్వాండో నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్‌గా డాక్టర్ తెప్పశ్రీను, జనరల్ సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ స్వాతి, వైస్‌ప్రెసిడెంట్ సామ నాగరాజు, జాయింట్ సెక్రటరీ భానుప్రకాశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శిరీన్, మహేశ్, పరమేష్ ఎన్నిక య్యారు. నూతనంగా ఎన్నికైన వారికి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

చారకొండ, ఏప్రిల్ 12 : సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరంలాంటిదని మాజీసర్పంచ్ మల్లీశ్వరి అన్నారు. శనివారం మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సురేశ్‌కు రూ.60వేలు, జంగమ్మకు రూ.25వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతోభరోసా కల్పిస్తుందన్నారు. అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, మహ్మద్ చాంద్‌పాషా, జంగయ్య, సంజీవ, సైదులు, గిరి యాదవ్, మహ్మద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

తాడూరు, ఏప్రిల్ 12 : మండల కేంద్రంతోపాటు మండలంలో తాడూరు, యాదిరెడ్డిపల్లి, ఇంద్రకల్, గుంతకోడూరు, అల్లాపూర్, పొల్కూరు, ఆకునెల్లికుదురు, మేడిపూర్, గుట్టలపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీరాములు, ఏడీఈ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రం, సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 12: మండలంలోని రామాపురంలో ప్రజా సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతలు కీశే మైలారం కృష్ణవారి జ్ఞాపకార్థంగా రూ. 10వేలు ఆర్థిక సహకారంతో మాజీ ఉప సర్పంచ్ నాగన్న గౌడ్ రిబ్బన్ కట్ చేసి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో వేసవి కాలంలో పేదలు, వృద్ధులు, వడ దెబ్బ బారిన పడకుండా వారి ఆరోగ్యంగా ఉండాలని దాతల సహకారంతో అంబలి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబలి తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో దాతలు శ్రీనివాస్‌చారి, భాస్కర్‌చారి, చంద్రయ్య యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బాలరాజు, నాయకులు ఉడుత నాగరాజు, కురుమయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సైదమ్మ, మధు, రాముడు, బిచ్చన్న, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌రెడ్డి మృతి బాధాకరం

వెల్దండ, ఏప్రిల్ 12 : మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి కుమారుడు అల్వాల్‌రెడ్డి మృతి ఎంతో బాధాకరమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో రాఘవేందర్ రెడ్డిఅన్నారు. అల్వాల్ రెడ్డిమృతి చెందిన విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి శనివారం వెల్దండలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ పంతులనాయక్, రమేశ్‌నాయక్, కొండల్, తిర్పత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి



కల్వకుర్తిలో ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ
- పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి/అమ్రాబాద్/వెల్దండ/ కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి, అచ్చంపేట టౌన్, వంగూరు,తిమ్మాజిపేట, బల్మూరు, ఊర్కొండ, ఏప్రిల్ 12 : పట్టణంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జన్మదినోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. శనివారం లక్ష తమలపాకులతో పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు విజితారెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ ఎడ్మసత్యం, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, మాజీ చైర్మన్ శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభా యాత్రను కోలాటాలతో నిర్వహించారు. మద్దిమడుగులో అంజన్నకు ప్రత్యేక కార్యక్రమాలతో పాటు మాల ధారణ విరమణ నిర్వహించినట్లు ఈవో నర్సింహులు తెలిపారు. వెల్దండ మండలంలో బుధారపేట ఆజనేయస్వామి, కొట్రతండావద్ద ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో భక్తులతో కిక్కిరిసాయి. కొల్లాపూర్ మండలంలో పెంట్లవెల్లితోపాటు పలు గ్రామాల్లో శనివారం హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలుగ్రామాల్లో యువకులు శోభా యాత్రను నిర్వహించారు.పెద్దకొత్తమండలంలో పెద్ద కార్పాములలో హనుమాన్ జయంతి సందర్భంగా భజరంగదళ్ కార్యకర్తలు శోభయాత్ర నిర్వహించారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అచ్చంపేట మండలంలో పట్టణంలోని జూబ్లీనగర్‌లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బాలాజీ పాల్గొన్నారు. వంగూరు మండలంలో మండలంలోని ఉప్పల్‌ప హాడ్‌గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలబీఆర్ఎస్ యూత్ నాయకుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో విద్యార్థులతో కలిసి పూజలు నిర్వహించారు. తిమ్మాజిపేట మండలంలో హనుమాన్ జయంతిని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పలు గ్రామాల్లో శోభా యాత్రను నిర్వహించారు.

బల్మూరు మండలంలోని హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక పూజలను చేశారు. దేవాలయ దగర స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఊర్కొండ మండలంలో పబ్బతి ఆంజనేయస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాలాధరణ భక్తులు బాజా భజంత్రీలతో ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం జెండాఊపి శోభాయాత్ర ప్రారంభించారు.కోడేరు మండలంలోని హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు.

ఊర్కొండలో శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్

లింగాలలో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్ డే

ఫేర్‌వెల్ డే సందర్భంగా డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 12 : జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఫేర్ వెల్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వివిధ స్థాయిలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజయ్య, ఏవో అధికారి మహమ్మద్‌ఇర్ఫాన్, అధ్యాపకులు మదన్‌మోహన్, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

యువ వికాసం అందేనా?

- ఈనెల 14తో ముగియనున్న దరఖాస్తుల గడువు
- వరుసగా మూడ్రోజుల సెలవులు ఆందోళనలో యువత

కోడేరు, ఏప్రిల్ 12: యువత స్వయం ఉపాధికోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్‌యువ వికాసం పథకం దరఖాస్తుల గడువు ఈ నెల 14న ముగియనుండగా నేటికీ దరఖాస్తులు చేసే వారి సంఖ్య ఉండటంతో ధ్రువపత్రాలు అందక ఆందోళన చెందుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తాసీల్దార్ కార్యాలయాల్లో వందలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో వైపు రెండో శనివారం ఆదివారం సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉండటంతో పెండింగ్ దరఖాస్తులు అందక పలువురు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం మెరుగైన సబ్సిడీతో రూ.4లక్షల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించడంతో యువతీ, యువకులు ఈ పథకానికి భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులు చేసే అవకాశం రావడంతో జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆశలు పెట్టుకుంది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ మార్చి 15న ప్రారంభించినా రుణాల పరిమితి కేటగిరీలు సబ్సిడీ నిధులపై స్పష్టత లేదు. పది రోజుల తర్వాత అంటే మార్చి 25న ఈ పథకం విధి విధానాలపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తరువాత ఈ బీసీ అభ్యర్థులనుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టింది. మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. దీంతో గతంలో ఇచ్చిన కుల, ధ్రువీకరణ పత్రాల స్థానంలో కొత్త ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవా కేంద్రాల వద్ద యువత పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసింది. రేషన్‌కార్డు లేకుంటే ఆదాయ, ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. దీంతో లక్షల మంది ఆ పత్రాల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు ఇచ్చారు. రెవెన్యూ కార్యాలయంలో సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో



రాజీవ్ యువవికాసం వెబ్‌సైట్

చాలావరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఈ నెల 14న గడువు పూర్తి ప్రకటించగా ఈ నెల 12, 13, 14 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉన్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాలు అందని దాదాపు లక్షల మంది ఆందోళన చెందుతున్నారు. మరి ప్రభుత్వం ఇచ్చిన గడువు తిరిగి పొడిగిస్తుందా లేక వచ్చిన వాటినే పరిశీలన చేస్తుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

సెల్‌ఫోన్ అందజేత

వెల్దండ, ఏప్రిల్ 12 : చారకొండ మండలకేంద్రానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. దీంతో బాధితుడు సీఈఐఆర్ యాప్‌లో దరఖాస్తు చేసుకోగా క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ అంజినాయక్ ట్రేస్ చేసి సెల్‌ఫోన్ గుర్తించి దొంగిలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సీఐ విష్ణువర్ధన్ రెడ్డి బాధితుడికి సెల్ ఫోన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోషణ పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, ఏప్రిల్ 12 : అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని బల్మూర్ క్లస్టర్ సీడీపీవో దమయంతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శాంత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గిరిజ, ఏఎన్ఎం రాజేజిబాయి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

చారకొండ, ఏప్రిల్ 12 : చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ నారాయణమ్మ అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో పోషక పక్ష సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలి చెప్పారు. పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్లు కృష్ణమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బిజినేపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని వడ్డెమాన్ గ్రామంలో సాయిలమ్మ శుక్రవారం మృతి చెందగా శనివారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాజేశ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊశన్న, శంకర్, వెంకటేశ్, వీరస్వామి, సుదర్శన్, అంజి తదితరులు ఉన్నారు.

ముగిసిన శనైశ్చరస్వామి ఉత్సవాలు

బిజినేపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని వడ్డెమాన్ గ్రామంలో నందీశ్వర, శనేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. గత మూడు రోజులుగా ఈ ఆలయంలో ఉత్సవాలను వైభవంగా ని